ఓం మహాగణపతయే నమః



టేకులపల్లి: మండలకేంద్రంలో గణేష్ మండపాన్ని ప్రారంభిస్తున్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



జూలూరుపాడు: పడమటనర్సాపురం శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలందుకుంటున్న గణనాథుడు



కొత్తగూడెం కూలీలైన్‌లో.. మహారాజా అవతారంలో 25 అడుగుల వినాయకుడు..

- ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- మండపాల్లో ప్రత్యేక పూజలందుకుంటున్న లంబోదరుడు

కొత్తగూడెంటౌన్: జైజై.. గణేషా.. జై బోలో గణేషా.. వాడవాడల, వీధివీధినా మండపాల్లో, ఆలయాల్లో గణేషుడి పాటలతో మార్మోగింది. వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కావడంతో మండపాల్లో వినాయకుడు కొలువుదీరాడు. వివిధ ఆకృతులలో గణేష్ విగ్రహాలను మండపాల్లో ప్రతిష్ఠించారు. అర్చకులు పవిత్ర పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాధాలను అందజేశారు. గణేష్ టెంపుల్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు ఇళ్లల్లో కూడా వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండపాల్లో కమిటీల ఆధ్వర్యంలో రెండోరోజు ఆదివారం లంబోధరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం, రుద్రంపూర్, ధన్‌బాద్, గౌతంపూర్, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, రాంపురం, సింగరేణి మెయిన్ ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో శనివారం మండపాల్లో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి ఘనంగా పూజలు నిర్వహించారు. రామవరం 7వ నంబర్‌లో రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో కోరుట్ల నుంచి సుమారు రూ.70 వేల ఖర్చుతో దాదాపు 20 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

పాల్వంచ: వినాయక నవరాత్రులను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు మండపాలను ఎమ్మెల్యే శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మాట్లాడుతూ.. పండుగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌కే సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, సాయిబాబా, నూకల రంగారావు, రాహుల్, సుధాకర్, నాగరాజు, వెంకన్న, శ్రీనివాస్, కోరె కృష్ణ, జకరయ్య పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: తొమ్మిదిరోజులపాటు జరుపుకోనున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం వాడవాడల వినాయకుని విగ్రహాలను పతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పెద్దమ్మతల్లి ఆలయంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ రజినీకుమారి, భక్తులు పాల్గొన్నారు.

సుజాతనగర్: మండల వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మేళతాళా మధ్య గణనాథుల విగ్రహాలను మండపాల్లో ప్రతిష్ఠించారు. మండపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. వివిధ రూపాల్లో గణనాథులు కొలువుదీరడంతో భక్తులతో మండపాలు సందడిగా మారాయి. విగ్రహాల వద్ద శని, ఆదివారాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జూలూరుపాడు: శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ఊరూరా గణేష్ విగ్రహాలు కొలువుదీరాయి. ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. పలు రూపాలల్లో ఉన్న గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠాపన చేశారు. ఆదివారం రెండో రోజు గణనాథునికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇల్లెందు: పట్టణంలో వినాయక చవితి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు నిర్వహించారు. కుటుంబంలో సుఖసంతోషాలు వర్ధిల్లాలని వేడుకున్నారు. వాడవాడలా విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదినంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సింగరేణి ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జీఎం జాన్‌ఆనంద్, ఎస్‌ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, క్లబ్ సెక్రెటరీ మహేష్‌లు కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: వినాయకచవితి సంబురాలను పల్లెల్లో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలోని కూడళ్లలో, ఆలయాలలో భారీ సెట్టింగులతో చలువపందిళ్లు నిర్మించి విఘ్నేశ్వరుని ప్రతిమను ప్రతిష్ఠించారు. భారీ వర్షంలోనూ భక్తులు తమ సాంప్రదాయన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. ప్రతి గ్రామంలోనూ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.



పాల్వంచ: వినాయకుడిని దర్శించుకుంటున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



ఇల్లెందు: నంబర్-2 బస్తీలోని రామాలయంలో..



సింగరేణి(కొత్తగూడెం): రామవరంలో..



పాల్వంచరూరల్: బస్వతారక కాలనీలో..



సుజాతనగర్: నాయకులగూడెంలో...



కేశవాపురంలో...



కొత్తగూడెంటౌన్: భజనమందిరం ఏరియాలో..



పెద్దబజార్‌లో..



మధుర బస్తీలో..



హెడ్డాఫీస్ ఏరియాలో..



కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియాలో..



ఇల్లెందు: ఇందిరానగర్‌లో..



కూరగాయల మార్కెట్‌లోని గణేష్ మండపంలో



ఇల్లెందురూరల్: విజయలక్ష్మి నగర్‌లో...



సుభాష్‌నగర్‌లో..



జూలూరుపాడు: కాకర్లలో..

క్లుప్తంగా

ఘనంగా ఎమ్మెల్యే జన్మదినం



ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న నాయకులు

ఇల్లెందు: ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు ఆదివారం ఇల్లెందులో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. పేదలకు అన్నదానం చేశారు. రక్తదానం చేసి, ఆస్పత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇల్లెందు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన గల ఎస్టీ న్యూ బాలికల హాస్టల్‌కు 42 ఇంచుల టీవీని ఎమ్మెల్యే వితరణగా అందజేశారు.

స్టేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే స్కూల్ గ్రౌండ్‌లో నూతనంగా స్టేజీ నిర్మాణం చేపట్టారు. ఆదివారం ఏరియా జీఎం జాన్ ఆనంద్ పనులు ప్రారంభించారు. త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడొద్దన్నారు. ఆయన వెంట డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం సివిల్ రవికుమార్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, అధికారులు వెంకటేశం ఉన్నారు.

రైతులకు పరిహారం అందిస్తాం..

పాల్వంచ: వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. పంట నష్టంపై ప్రభుత్వం సర్వే చేసి వివరాలు సేకరించాలని వ్యవసాయ శాఖకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. గత ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పాపాన పోలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఒక్కో ఎకరాకు రూ.10వేల చొప్పున నష్ట పరిహారం అందించిందన్నారు. సమావేశంలో నూకల రంగారావు, భట్టు మురళీ, సాంబయ్య, ఇమ్మానియేల్, ఉదయ్‌కుమార్, భార్గవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ మరణం తీరని లోటు

కొత్తగూడెంటౌన్: గాజులరాజం బస్తీకి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం, గాయకుడు, రచయిత, కవి జీవీబీ ప్రసాద్ (75) ఆదివారం తెల్లవారుజామున మరణించారు. ఈ మేరకు కొత్తగూడెంకు చెందిన కళాకారులు ఎం.కృష్ణస్వామి, ఘంటాడికృష్ణ, అల్లిశంకర్, మద్దెల శివకుమార్‌లు ఒక ప్రకటనలో ప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించండి..

ఇల్లెందు: సివిల్ సప్లై అధికారులు హమాలీల సమస్యలను పరిష్కరించాలని, దీనిపై ఈ నెల 10న సివిల్ సప్లై కమిషనర్ ఆఫీస్‌లో చర్చలు ఉంటాయని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలీ కోరారు. ఆదివారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హమాలీలు ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నా వారి జీవితాల్లో వెలుగులు నిండటం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్‌ఐ, బీమా లాంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలేందర్, సంపత్, సీతారాములు, రమేష్, నాగేష్, చంద్రమౌలి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ..

సుజాతనగర్: మండల కేంద్రంలో శనివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి, స్థానికులు తెలిపిన వివరాలు.. నాయకులగూడెం గ్రామానికి చెందిన సీహెచ్ వీరభద్రం ద్విచక్రవాహనంపై వస్తూ సుజాతనగర్‌లో రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో కొత్తగూడేనికి చెందిన యాకుబ్ పాషా బైక్‌పై సుజాతనగర్ వస్తున్నాడు. ఈ క్రమంలో ఇద్దరి వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. కాగా ఈ ఘటనపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని ఎస్సై తెలిపారు.

వానొస్తే అవస్థ..



వాననీటితో సుజాతనగర్ చౌరస్తా

ఒక మోస్తారు వర్షం కురిస్తే చాలు.. సుజాతనగర్ ప్రధాన సెంటర్ జలమయంగా మారుతోంది. ఈ ప్రాంతం పల్లంగా ఉండడం, వరద నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతోంది. మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉంటున్నాయి. పాదాచారులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఈ సమస్య ఉన్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. – సుజాతనగర్

పర్యావరణాన్ని రక్షించుకుందాం..

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీలోని రామవరం 8వ వార్డులోని మాతాశిశు ఆస్పత్రిలో ఆదివారం రామవరం పరిరక్షణ కమిటీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పాటి మోహన్‌రావు మాట్లాడుతూ.. దేశప్రగతి కోసం అందరూ ఐక్యం కావాలని, దేశ ప్రగతిలో నైను సైతం అనే ఉద్యమంలో తాము ఆస్పత్రి ఆవరణలో జాతీయ రహదారి వెంట సొంత ఖర్చులతో మొక్కలు నాటుతున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని, మీ ఇంట్లో జరిగి ప్రతి శుభాకార్యం, పుట్టిన రోజు, వివాహ పర్వదినం రోజు మీ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా, చాట్లపెల్లి భద్రయ్య, లోద్ రజిత్, ఫయాజ్, మస్త, అలీమ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో విద్య, వైద్యంపై దృష్టి పెట్టండి



కవితానాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం మూడు రీజియన్లలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లల నాణ్యమైన విద్యకోసం కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని బీఎంఎస్ జాతీయ నాయకుడు మాధవనాయక్ అన్నారు. కొత్తగూడె ం కార్పొరేట్ వర్క్‌షాపులో కార్మికుల జాగరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో బదిలీ వర్కర్ల డిజిగ్నేషన్ వెంటనే రద్దు చేసి గౌరవప్రదమైన డిజిగ్నేషన్ పేర్లతో మార్చుతేవాలని, ఆస్పత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల పిల్లలకు నాణ్యమైన అందక, రూ.లక్షలు చెల్లిస్తూ ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారన్నారు.

కోలిండియా మాదిరిగా సింగరేణి కంపెనీలలో క్యాడర్ స్కీమ్‌లను సవరించి, బదిలీ వర్కర్ అనే డిజిగ్నేషన్ మార్చి గౌరవ ప్రదమైన క్యాడర్ పేర్లు ఏర్పాటు చేయాలన్నారు. కోలిండియాలో బొగ్గు గనుల కోసం భూ సేకరణకు పరిహారం పెంచాలని, ఇందుకు ఒక కమిటీని నియమించాలన్నారు. అనంతరం సమస్యలపై జీఎం పర్సనల్ (ఐఆర్‌పీఎం) కవితానాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యకరమంలో సంఘం చందర్, ఏ.టాకూర్, కనుకుంట్ల రాజేష్, అల్లి ప్రకాశ్, ఇనుపనూరి నాగేశ్వరరావు, సృజన్, రాకేష్, కే.రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లించాలి

ఇల్లెందు: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ చెల్లించాలని ఇఫ్టూ నాయకులు జే.సీతారామయ్య, తోడేటి నాగేశ్వరరావు కోరారు. ఆదివారం ఇల్లెందులో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల చిన్న చూపు చూస్తోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేస్తామని ప్రకటించి విస్మరించిందని విమర్శించారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్‌తో పాటు హెచ్‌పీసీ వేతనాలు అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని కోరారు. ఈ నెల 19న ఖమ్మంలో ప్రాంతీయ సదస్సు, 20 వరకు నిర్వహించే ప్రచార ఆందోళనలు, 30న హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాసుద్దీన్, శ్రీనివాస్, అంజయ్య, సారంగపాణి పాల్గొన్నారు.

ఏకధాటిగా దంచికొట్టిన వాన

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- వరి, పత్తి, మిర్చి పంటలకు భారీ నష్టం

ఇల్లెందురూరల్: వారంరోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షం వినాయక చవితి వేడుకలకు శాంతిస్తుందని అందరూ భావించినప్పటికీ శనివారం రాత్రి మరోసారి వరుణుడు తన ఉగ్రరూపాన్ని చూపించాడు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు ముగిసిన వెంటనే చిరుజల్లుల రూపంలో ప్రారంభమై ఏకధాటిగా భారీవర్షం అర్ధరాత్రి వరకు కురిసింది. ఆదివారం జనజీవనం స్తంభించింది. పత్తి, మిరప తోటల్లో వాననీరు నిలిచింది. మస్సివాగు, ముర్రేడు, చలివాగు ఉధృతంగా ప్రవహించాయి. రాఘబోయినగూడెం పెద్దచెరువు అలుగు నీరు వంతెన మీదుగా ప్రవహించడంతో ఆరు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. పోలారం గ్రామంలోనూ పెద్దచెరువు అలుగు ఉధృతితో పోలారం, అమర్‌సింగ్‌తండా గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి.

టేకులపల్లి: టేకులపల్లి మండలంలో రెండు రోజులుగా కుండపోత వాన పడింది. వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు అలుగు పోస్తున్నాయి. పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కేటీసీలోనూ వరద నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది.

జూలూరుపాడు: మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లాయి.



జూలూరుపాడు: రాంపురంతండాలో మూగజీవాలు, కాపరులను వాగు దాటిస్తున్న పోలీసులు

శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురవగా సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు కుండపోత వర్షం కురిసింది. గ్రామాల్లో వీధులన్నీ జలమయంగా మారాయి. పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అవస్తలు పడ్డారు. పత్తి, వరి, మిరప పంటలు నీటమునిగాయి. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. వాగులు ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలు వాగులు దాటకుండా అధికారులు ట్రాక్టర్లు అడ్డు పెట్టించారు. వాగులను ఎస్‌ఐ రాణా ప్రతాప్, పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. శనివారం సాయంత్రం కురిసిన కుండపోత వర్షానికి ఎలుకలొద్దు–రాంపురంతండా గ్రామాల మధ్యగల గండిరేవు ఉప్పొంగి ప్రవహించింది. గొర్రెలు, మేకలు గండిరేవు వాగు అవతల వైపు మేతకు రాంపురంతండాకు చెందిన కాపరులు తోలుకెళ్లారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో దాటే అవకాశం లేకపోవడంతో వాగు అవతలి వైపు సుమారు 300 మూగజీవాలతోపాటు, 10 కాపురులు చిక్కుకపోయారు. విషయం తెలుసుకున్న జూలూరుపాడు ఎస్‌ఐ రాణా ప్రతాప్ తన పోలీస్ సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకున్నారు. చీకటి పడటంతో పోలీస్ వాహనాల లైట్ల వెలుతురులో మూగజీవాలు, కాపరులను తాడు సాయంతో వాగు దాటించారు.

నిండిన సింగభూపాలెం చెరువు..

సుజాతనగర్: మండలంలోని సింగభూపాలెం చెరువు వరద నీటితో పూర్తిస్థాయిలో నిండింది. ప్రస్తుతం చెరువులో ఎడమ కాల్వ వద్ద 22 అడుగులు, కుడి కాల్వ వద్ద 19 అడుగులు నీటిమట్టం ఉంది. గతంలో ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో చెరువు కట్ట పటిష్టతకు చర్యలు తీసుకున్నారు. 200 డయా బోర్ వెల్స్‌ను ఏర్పాటు చేసి వాటిలో ఇసుక నింపి ఫైల్ ఫౌండేషన్ ప్రక్రియ ద్వారా రూ.45 లక్షల వ్యయంతో చెరువు కుంగకుండా చేశారు. అయితే ఇప్పుడు చెరువు పూర్తిస్థాయిలో నిండటంతో కట్టకు గతంలో మాదిరిగా పగుళ్లు వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు ఆదివారం చెరువు కట్టను సీపీఎం నాయకులు సందర్శించారు. చెరువు కట్టకు పటిష్టతకు నాణ్యమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాగా ఇరిగేషన్ అధికారులు కట్ట తెగే అవకాశం లేదని చెప్పారు.



ఇల్లెందురూరల్: వంతెన మీదుగా ప్రవహిస్తున్న రాఘబోయినగూడెం పెద్దచెరువు అలుగునీరు



టేకులపల్లి: రాంపురం వద్ద రాకపోకలను నిలిపి వేసిన దృశ్యం



సుజాతనగర్: నిండిన సింగభూపాలెం చెరువు